ఇదేం సర్దుబాటు?

19 వరకు బడిబాట.. 13 వరకే టీచర్ల సర్దుబాటు

- అశాస్త్రీయ ఉత్తర్వులు.. ఆందోళనలో ఉపాధ్యాయులు
- సర్కార్ ఆదేశాలపై ఉపాధ్యాయుల మండిపాటు
- బడిబాటపై ప్రభావం చూపుతుందని ఆందోళన
- ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్

కరీంనగర్, జూన్ 8 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచి.. విద్యార్థులను చేర్చుకునేందుకు ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అందుకు విరుద్ధంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడం విమర్శలకు తావిస్తున్నది. ఉపాధ్యాయులున్న చోట పిల్లలు లేకపోవడం.. పిల్లలున్న చోట ఉపాధ్యాయులు లేకపోవడం.. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఆదరణ కోల్పోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బడిబాట ముగిసిన తర్వాత ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాల్సిన ప్రభుత్వం.. అందుకు భిన్నంగా ఈ నెల 13లోపే ఈ ప్రక్రియ ముగించాలని, అదీ నిరుటి విద్యార్థుల సంఖ్య పరిగణనలోకి తీసుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడంపై ఆందోళన వ్యక్తమవుతున్నది. బడిబాటకు, సర్దుబాటుకు మధ్య పొంతనలేని ఉత్తర్వులు ఇచ్చి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరోసారి తన అస్పష్టతను చాటుకున్నదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆదరణ కోల్పోతున్న పాఠశాలలు

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గద్దపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిది మంది విద్యార్థులకు ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఉన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుళ్లకోట ప్రాథమికోన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులుంటే.. ఆరుగురు టీచర్లు మాత్రమే ఉన్నారు. ఇది ఒకటిరెండు బడులకు సంబంధించిన వ్యవహారం మాత్రమే కాదు.. రాష్ట్రంలోని మెజార్టీ పాఠశాలల్లో ఇదే పరిస్థితి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి, నాణ్యమైన విద్యనుఅందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది ప్రభుత్వం సర్దుబాటు ప్రక్రియను అక్టోబర్, నవంబర్‌లో చేపట్టింది. అప్పటికే పాఠశాలలకు జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

విద్యాశాఖ నిరుడు విడుదల చేసిన నివేదిక

రాష్ట్రంలో 26,287 ప్రభుత్వ పాఠశాలలు ఉంటే.. అందులో ఒక్క విద్యార్థి కూడా లేని పాఠశాలలు 1,864 ఉన్నట్టు నిరుడు సెప్టెంబర్‌లో విద్యాశాఖ విడుదల చేసిన ఓ నివేదికలో పేర్కొంది. 1-30 మంది విద్యార్థులున్న పాఠశాలలు 9,447, 31-100 విద్యార్థులున్న 9,609 ఉన్నట్టు తెలిపింది. ఏయేటికాయేడు ప్రభుత్వ పాఠశాలల్లో సంఖ్య గణనీయంగా తగ్గుతున్నట్టు ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి జూలైలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విద్యాశాఖ విడుదల చేసిన నివేదికలోనూ.. లక్షల సంఖ్యలో విద్యార్థులు తగ్గుతున్నట్టు పేర్కొంది.

అంతా అయోమయం

అంగన్‌వాడీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి బడిబాట నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. ఆచరణలో మాత్రం ఎవరూ పర్యవేక్షణ చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఉపాధ్యాయులు మాత్రమే బడిబాట నిర్వహిస్తున్నారు. 'మీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు కదా? పిల్లవాడిని పంపిస్తే ఎలా బోధిస్తారు?' అని తల్లిదండ్రుల నుంచి అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. సర్దుబాటుపై ప్రభుత్వం పునరాలోచన చేసి అందుకు అనువైన ఉత్తర్వులు జారీ చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఆ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

బడిబాటకు- సర్దుబాటుకు మధ్య పొంతన లేకుండా విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఓ వైపు ఉపాధ్యాయులతో సహా అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చుతామంటూ బడిబాటలో హామీ ఇవ్వాలంటూ ఉపాధ్యాయులకు విద్యాశాఖ చెప్తున్నది. ఈసారి విద్యార్థులకు సరిపడే విధంగా ఉపాధ్యాయులొస్తారని మేము భరోసా ఇస్తున్నాం. కానీ, విద్యాశాఖ సర్దుబాటుకు సంబంధించి విడుదలచేసిన ఉత్తర్వులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. బడిబాట కాకముందే సర్దుబాటు అదీ కూడా గతేడాది విద్యార్థుల గణాంకాలు తీసుకొని సర్దుబాటు చేయాలంటూ ఉత్తర్వులు ఇవ్వడం వల్ల అంతా అయోమయం నెలకొన్నది.

– రాజిరెడ్డి, తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

లోపభూయిష్టంగా ఉత్తర్వులు

సర్దుబాటుకు సంబంధించిన ఉత్తర్వులు లోపభూయిష్టంగా ఉన్నాయి. బడిబాట తదుపరి మాత్రమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టేలా విద్యాశాఖ తక్షణం ఉత్తర్వులు జారీచేయాలి. అప్పుడే ఉపాధ్యాయుల్లో నెలకొన్న అయోమయం, అస్పష్టత పోతుంది. సర్దుబాటు ఉత్తర్వులు వెంటనే సవరించాలి. ప్రాథమిక విద్య అనేది విద్యార్థులకు పునాది దశ లాంటింది. 11-60 మంది విద్యార్థులుంటే ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలని సర్దుబాటు ఉత్తర్వుల్లో విద్యాశాఖ పేర్కొంది. ఇలా అయితే గుణాత్మక విద్యా ఎలా అందుతుంది? ఐదు తరగతులకు కలిపి మొత్తం 18 సబ్జెక్టులుంటాయి.

– మహిపాల్‌రెడ్డి, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు

ఈ నెల 27 నుంచి జూలై 9 వరకు అవకాశం

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (సెప్టెంబర్ 5)ని పురస్కరించుకుని అందజేసే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు 2025 సంవత్సరానికి ఉన్నత టీచర్లు, అధ్యాపకులు, ఆచార్యులు దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం సూచించింది. స్కూల్ టీచర్లు ఈ నెల 27నుంచి జూలై 15 వరకు, ఉన్నత పాఠశాల టీచర్లు జూలై 9 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించింది. ఉన్నత విద్యలో 25, పాలిటెక్నిక్ లెక్చరర్ల కోటాలో 10 మందికి అవార్డులిస్తామని కేంద్రం తెలిపింది. స్కూల్ టీచర్ల కోటాలో 50కి పైగా అవార్డులిచ్చే అవకాశముంది.

హామీ ఇస్తేనే అడ్మిషన్

గురుకులంలో ప్రత్యేక నిబంధన

హైదరాబాద్, జూన్8 (నమస్తే తెలంగాణ): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ మరో కొత్త నిబంధన పెట్టింది. సొసైటీ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులు లిఖితపూర్వక హామీ ఇస్తేనే ఫౌండేషన్ కోర్సులో అడ్మిషన్ కల్పించాలని గురుకుల ప్రిన్సిపాల్స్‌కు సొసైటీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఐఐటీ, నీట్ తదితర పోటీపరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసిన 9 గురుకులాల్లో ఫౌండేషన్ కోర్సులు నిర్వహిస్తున్నది. సొసైటీ గురుకులంలో 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఫౌండేషన్ కోర్సులో 8వ తరగతిలో ప్రవేశాలు కల్పిస్తున్నది. ఇష్టపూర్వకంగానే అడ్మిషన్ తీసుకున్నానని, శిక్షణ పూర్తయ్యేవరకూ క్రమశిక్షణతో నడుచుకుంటానని, నియమ, నిబంధనలు, టైం టేబుల్ పాటిస్తానని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు లిఖితపూర్వకంగా హామీ ఇవ్వాల్సి ఉంది. పరీక్షల్లో 70 శాతం మార్కులు రానట్టయితే పూర్వ పాఠశాలకు స్వచ్ఛందంగా వెళ్తానని స్పష్టంగా రాసివ్వాలని సొసైటీ నిర్దేశించింది.

పీఎం కుసుమ్ పీపీఏలకు బ్రేక్!

- సంతకం చేసేందుకు రైతుల నిరాకరణ
- నమస్తే తెలంగాణ కథనంలో అప్రమత్తమైన అన్నదాతలు
- అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్‌లోని టీజీ రెడ్‌కో కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న అధికారులు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): ప్రధాన మంత్రి కుసుమ్ స్కీమ్‌పై రైతుల అభ్యంతరాల నేపథ్యంలో టీజీరెడ్‌కోతో ఒప్పందాలకు బ్రేక్ పడింది. పొలాల్లో ఏర్పాటు చేసే సోలార్ ప్లాంట్లకు సంబంధించిన స్పష్టత ఇచ్చేవరకు పీపీఏలపై సంతకాలు చేయబోమని రైతులు స్పష్టంచేశారు. పీఎం కుసుమ్ స్కీమ్‌లో ఒప్పందం చేసుకునేందుకు రావాలంటూ టీజీరెడ్‌కో అధికారులు రైతులకు సూచించారు. ఈ అంశంపై ఆదివారం 'రైతులపైనే సోలార్ ప్లాంట్ల విద్యుత్తు భారం' శీర్షికతో నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. రైతులకు వ్యతిరేకంగా ఉన్న నిబంధనలను ఈ కథనం బయటపెట్టింది. అధికారుల ఆహ్వానం మేరకు తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి రైతులు హైదరాబాద్‌లోని టీజీరెడ్‌కో కార్యాలయానికి వచ్చి తమ అభ్యంతరాలను పరిగణిలోకి తీసుకోవాలని, అనుమానాలను నివృత్తిచేయాలని కోరారు. అంతవరకు పీపీఏలపై సంతకాలు చేయబోమని తేల్చిచెప్పారు. దీంతో టీజీరెడ్‌కో వీసీ అండ్ ఎండీ అనిల, సీజీఎం ప్రభాకర్ రైతులతో చర్చలు జరిపారు. తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరిబాబు, ఉపాధ్యక్షుడు రాజేశ్, జాయింట్ సెక్రటరీ బాబునాయుడు చర్చల్లో పాల్గొని సందేహాలు వ్యక్తంచేశారు. రైతులకు స్పష్టత ఇచ్చేందుకు ఒక అధికారిని నియమించామని, కాల్ చేసి సందేహాలు నివృత్తిచేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

రైతులు అభ్యంతరాలు, డిమాండ్లు

- ప్లాంట్ నుంచి సబ్‌స్టేషన్‌కు విద్యుత్తు లైన్‌ను డిస్కం అధికారులే ఏర్పాటు చేయాలి.
- రైతులకు బలవంతంగా హెచ్‌టీ కనెక్షన్ కట్టబెట్టడం ఎందుకు? జనరేటర్‌తో, ఎల్‌టీ కనెక్షన్‌తో ప్లాంట్ నడుపుకుంటాం. రెడ్‌కోకు అభ్యంతరమేంటి? రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో హెచ్‌టీ కనెక్షన్ ఇవ్వడం లేదు. మన దగ్గర ఎందుకు పాటించడం?
- రైతు రుణమాఫీ చేస్తారన్న ఆశతో రుణాలు కట్టలేదు. సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా, బ్యాంక్‌లు రుణాలు మంజూరు చేయించాలి.
- మాకు ఒప్పంద పత్రాలు తెలుగులోనే ఇవ్వాలి. ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ఇప్పిస్తామన్నారు. ఇప్పుడు స్పష్టతలేదు.
- ఒక రైతు భార్య పేరు, తన పేరు మీద రెండు ప్లాంట్లు ఏర్పాటు చేసుకుంటే వ్యవసాయ మౌలిక సదుపాయాల ఆర్థిక నిధి నుంచి రూ. 2 కోట్ల రుణం వరకు 3శాతం వడ్డీ రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించాలి.
- 60 ఏండ్లు దాటిన వారికి బ్యాంకులు రుణాలివ్వడంలేదు. ఇందుకు పరిష్కారం చూపాలి.

చేప ప్రసాదం పంపిణీ

- ప్రారంభించిన మంత్రి పొన్నం
- గుండెపోటుతో వృద్ధుడి మృతి

సుల్తాన్‌బజార్, జూన్ 8: నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఆదివారం బత్తిని సోదరుల చేపమందు ప్రసాదాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్, నాయకుడు మధుయాష్కీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. మృగశిర కార్తె రోజు చేపప్రసాదం తీసుకోవడం వల్ల అస్తమా తగ్గుతుందని చాలామంది నమ్ముతుంటారని తెలిపారు. రాత్రి 7గంటల వరకు 47వేల చేప పిల్లల విక్రయాలు జరిగినట్టు అధికారులు పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీలో మెదక్ జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగి సత్యనారాయణ (75) చేపమందు కోసం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు వచ్చి క్యూలో నిల్చున్నాడు. ఆ సమయంలో ఆయనకు హార్ట్ స్ట్రోక్ వచ్చి పడిపోయాడు. వైద్య సిబ్బంది సీపీఆర్ చేయగా, అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

కలిసికట్టుగా డిమాండ్లు సాధించుకుందాం..

'ఎక్సైజ్‌శాఖ ఆఫీసర్స్' తీర్మానం

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : ఎక్సైజ్‌శాఖలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అందరూ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీ పీఈఈఓఏ) సర్వసభ్య సమావేశం జరిగింది. ఎక్సైజ్‌శాఖలో అసోసియేషన్ నుంచి ప్రభుత్వానికి ఇవ్వవలసిన వినతులు, హక్కులు, విధుల నిర్వహణ గురించి పలు తీర్మానాలు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఆఫీసర్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్ల స్థాయి అధికారులు హాజరయ్యారు. అసోసియేషన్‌కు కొత్త స్టీరింగ్ కమిటీని నియమించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

'కల్తీ విత్తనాల సమాచారమివ్వండి'

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మేవారి సమాచారాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇవ్వాలని రైతులకు పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. కల్తీ విత్తనాలు అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

జూబ్లీహిల్స్‌కు 'ట్యాపింగ్ సిట్'

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల కేసును విచారిస్తున్న సిట్ కార్యాలయాన్ని మాసాబ్ ట్యాంక్ నుంచి జూబ్లీహిల్స్‌కు మార్చారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సోమవారం సిట్ విచారణకు హాజరుకానున్నారని తెలుస్తున్నది.

టీఏడీ అధ్యక్షుడిగా ఉపేందర్

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ అధ్యక్షుడిగా ఉపేందర్‌గౌడ్ ఎన్నికయ్యారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ గ్రామానికి చెందిన ఉపేందర్‌గౌడ్ డెన్మార్క్‌లో స్థిరపడ్డారు. ఉపేందర్ తండ్రి జీడయ్య రిటైర్డ్ హెడ్‌మాస్టర్. బీసీఏ చదివిన తర్వాత డెన్మార్క్‌లో మాస్టర్స్ పూర్తిచేసిన ఉపేందర్ అక్కడే స్థిరపడ్డారు. తెలంగాణ ప్రొఫెషన్స్‌ను ఏకం చేసి సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా సురేందర్, కార్యదర్శిగా విజయ్‌మోహన్ గోపి, కోశాధికారిగా ఈశ్వర్, టెక్నికల్ మేనేజర్‌గా పవన్‌కుమార్, ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ మేనేజర్‌గా సతీశ్, కార్యవర్గ సభ్యులుగా రాజ్‌కుమార్, రమేశ్‌ను ఎన్నుకున్నారు.

ఏపీ ఎప్‌సెట్ ఇంజినీరింగ్ టాపర్ మనోడే..

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ) : ఏపీ ఎప్‌సెట్ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ఇద్దరు చొప్పున నలుగురు రాష్ట్ర విద్యార్థులు టాప్-10లో నిలిచారు. ఇంజినీరింగ్ విభాగం స్టేట్ టాపర్‌గా హైదరాబాద్ వనస్థలిపురానికి చెందిన అవనగంటి అనిరుధ్‌రెడ్డి నిలిచాడు. హనుమకొండ జవహర్‌కాలనీకి చెందిన శాగంటి త్రిశూల్ 8వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో హైదరాబాద్‌లోని మదీనగూడకు చెందిన విద్యార్థి షణ్ముఖ నిశాంత్ అక్షింతల రెండో ర్యాంకు సాధించాడు. హనుమకొండలోని సుబేదారికి చెందిన యంత్రపతి షణ్ముఖ్ నాలుగో ర్యాంకు సాధించాడు.

సజావుగా 'టీజీ ఐసెట్'

- తొలిరోజు 44,033 మంది విద్యార్థుల హాజరు
- సోమవారంతో ముగియనున్న ప్రవేశ పరీక్ష

రామగిరి, జూన్ 8: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన 'టీజీఐసెట్-2025' ప్రవేశ పరీక్ష తొలిరోజైన ఆదివారం సజావుగా ముగిసింది. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో తెలంగాణవ్యాప్తంగా ఆది, సోమవారాల్లో మూడు సెషన్‌లలో 'టీజీఐసెట్-2025' నిర్వహిస్తున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు సెషన్-1లో నిర్వహించిన పరీక్షకు 24,330 మందికి 21,897 మంది (90%) విద్యార్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సెషన్-2లో నిర్వహించిన పరీక్షకు 24,330 మందికి 22,136 మంది (90.98%) విద్యార్థులు హాజరయ్యారు. సోమవారం ఉదయం జరగాల్సిన సెషన్-3తో టీజీ ఐసెట్ ముగుస్తుంది. నల్లగొండలో సెట్ చైర్మన్ ఖాజా అల్తాఫ్‌హుస్సేన్, హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించారు. జూలై 7న ఫలితాలు విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00, 2.30, 6.00, 9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.15,2.30,6.15,9.30
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం 70 ఎంఎంఎ/సి - మల్కాజ్‌గిరి 6.00,9.00PM

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.20,7.30,10.50 తమిళ్: 10.15,1.50,4.25,7.50,10.35
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.25, 12.40, 4.20, 7.35, 11.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.45,10.55 తమిళ్: 1.35,7.50
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10, 12.45, 4.10, 7.35,11.00
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.20, 12.45, 4.10, 7.35, 11.00 తమిళ్: 10.45,4.50,7.50,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 9.10,12.35, 4.00, 5.00, 7.25,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.45, 11.15,1.10,3.40,7.15,10.40
PVR పివిఆర్ - మూసారంబాగ్ 9.45,11.10,1.10,4.25, 7.20,10.45
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.40,4.10,7.35 తమిళ్: 1.00,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10, 2.35,4.05, 7.30, 10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,1.15,4.00,7.25,10.50
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,4.10,7.35,11.00
లులు మాల్ - కూకట్‌పల్లి 9.30,12.35,4.05,11.05 తమిళ్: 7.35
CCPL - మల్కాజ్‌గిరి 9.30,12.40,4.10,7.40,11.10 తమిళ్: 7.30,11.00
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 9.30,12.40,4.10,7.40, 11.10 తమిళ్: 7.45
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.40,11.00 తమిళ్: 7.40 హిందీ: 4.05
సుధ - శాలిబండ 9.30,12.40,11.10 తమిళ్: 7.50, హిందీ: 7.40
టిఎన్ఆర్ - కొంపల్లి 9.00,12.10,4.00,7.30,10.40 తమిళ్: 9.40,12.45,4.15,7.45,11.15
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,2.00,3.50,7.20,10.50
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.40,1.05,4.20,7.20,10.50 తమిళ్: 10.30,7.10
ఎం.పి.మాల్ - కాచిగూడ 9.20,12.50, 4.10,7.10, 10.40, హిందీ: 10.10,10.20
సత్వనెక్సిస్ మాల్స్ - కూవాడిగూడ 10.00,1.35,4.30,7.20,10.50 హిందీ: 11.00, 10.20
అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.00,12.30, 4.00,7.30,11.00 తమిళ్: 10.40,10.30
ఎఎంఆర్ - మౌలాలి 12.45,4.00,7.15,10.30 తమిళ్: 9.00, 12.15,3.30,6.45,10.00
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,12.40,4.30,7.10,10.25 తమిళ్: 10.15,3.55,10.35
ఎఎంబి - గచ్చిబౌలి 9.45, 12.50, 4.15,7.20, 10.35 తమిళ్: 9.35,1.00,4.05,7.30,10.50
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.40,1.00,4.20,7.40,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
స్కైమాల్ - సనత్‌నగర్ 9.00,12.15,3.30,6.45, 10.00 తమిళ్: 1.15
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.45,4.00,7.15, 10.30,11.00 తమిళ్: 12.15
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,1.25,4.25,7.30,10.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.00,1.15,4.20,7.30,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.25, 1.35, 4.35, 7.30, 10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00, 1.15, 4.30, 7.45, 11.00
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,7.35,10.45 తమిళ్: 10.00, 4.25
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.10,1.20,4.25,7.30,10.45
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.15, 6.30, 9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.15,7.30,10.45 తమిళ్: 9.30, 12.45, 4.00, 7.15,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15, 2.00, 6.00, 9.15
టివోలి - సికింద్రాబాద్ 10.00,1.10,4.20,7.35,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00, 2.30, 4.30, 7.00,10.30
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.00,1.10,4.20,7.30,10.40
జెపి ఎ/సి - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
ఏషియన్ సూపర్-బాలాపూర్ (Fully Renovated, Latest Equipment) 11.15AM, 2.30, 6.15, 9.30PM

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
తాక్కూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.30,2.50,6.50,10.20
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి- ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
వివిఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
వెంకటరమణ పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి -కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
సాయి పూజ 70 ఎంఎం ఎ/సి -సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 ఎంఎం ఎ/సి -ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
శ్రీ కృష్ణ 70 ఎంఎం ఎ/సి -ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల



సంప్రదించండి: 9849703118

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00 AM, 2.00, 6.00, 9.00PM

రాజధాని 70 ఎంఎం ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.30 AM, 6.30 PM
తాక్కూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇసిఐఎల్ 2.15, 9.15 PM

ఎఎంబి - గచ్చిబౌలి 1.05, 10.35 PM
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ -11.30AM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 7.45PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05, 8.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50,10.45PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 11.05,7.25,10.30PM
PVR గలేరియా - పంజాగుట్ట 5.10,10.40PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.10,7.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 5.10,10.40PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.05,7.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50, 7.45PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 11.10,11.00PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 5.05,10.35PM
లులు మాల్ - కూకట్‌పల్లి 10.00, 4.30PM
CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40PM
డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 4.30,7.40PM
మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,7.50PM
సుధ-శాలిబండ 5.15PM
టిఎన్ఆర్ - కొంపల్లి 11.00,1.15,7.35
ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.30, 10.20PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.15, 10.40PM
సత్వనెక్సిస్ మాల్స్ - కూవాడిగూడ 12.00,10.30PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 12.10, 10.40PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 4.25, 7.35 PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 5.10,10.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 5.10,10.40PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00,7.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.50PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.20PM
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00,10.00PM
ప్లాటినమ్ - గచ్చిబౌలి 3.30,8.30PM
ఎంక్యూబ్-అత్తాపూర్ 4.30PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,7.25PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.45,7.25PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30PM
ఏషియన్‌రాధిక - కాప్రా 11.00,7.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.35,7.30PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00, 5.05PM
టివోలి - సికింద్రాబాద్ 4.45,10.40PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.30,7.45PM
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,7.45PM
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.25,10.40PM

ఏబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | పివిఆర్ ఎస్2-వరంగల్ | ప్రియ డీలక్స్-కామారెడ్డి | రాజేష్-గోదావరిఖని | మహేశ్వరి-నారాయణపేట
వెంకటేశ్వర - కరీంనగర్ | వెంకటేశ్వర-నల్గొండ | ఏషియన్ సాయిదత్త 35-మెదక్ | రాఘవేంద్ర-జడ్చర్ల | రామకృష్ణ-నకిరేకల్
ఏషియన్ గీత - నిజామాబాద్ | జిబిఆర్ మల్టిప్లెక్స్-కోదాడ | శ్రీనివాస-సిద్దిపేట | కిన్నెర 70 ఎంఎం-కోరుట్ల | అలంకార్-సూర్యాపేట
పివిఆర్ వేణు-నిజామాబాద్ | వెంకటేశ్వర - కోదాడ | శ్రీనివాస-సత్తుపల్లి | వెంకటేశ్వర-దేవరకొండ | రుక్మిణి-సంగారెడ్డి
దేవి-నిజామాబాద్ | ఏషియన్ తిరుమల-సూర్యాపేట | సాయిబాబా-షాద్‌నగర్ | యాదగిరి-గజ్వేల్ | లక్ష్మీ 70 ఎంఎం - కోస్గి
సాయిరాం-ఖమ్మం | పివిఆర్ జెబిఆర్ మాల్-ఆర్మూర్ | వెంకటేశ్వర-వనపర్తి | పార్థసారధి-కల్వకుర్తి | బాలాజీ-ములుగు
వెంకటేశ్వర-మహబూబాబాద్ | ఏషియన్ శ్రీదేవి మాల్-హన్మకొండ | వెంకటేశ్వర-బాన్సువాడ | పరమేశ్వరి-కొత్తగూడెం
వెంకట్రామా-వరంగల్ | మీరజ్ సినిమాస్-రాయిచూర్ | GLOBAL CINEMAS LLP RELEASE

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి- ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.15,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.00,2.10,5.00,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05,11.05
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50,10.45
PVR కూకట్‌పల్లి-11.00,7.45,10.55
PVR గలేరియా - పంజాగుట్ట 2.50,10.55
PVR పివిఆర్-ఎర్రమంజిల్ 4.25,7.35
PVR పివిఆర్-మూసారంబాగ్ 4.50,10.30
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.25
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.50,10.55
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 1.55,7.50
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 5.00
లులు మాల్-కూకట్‌పల్లి 1.10,7.40
CCPL-మల్కాజ్‌గిరి 1.20
డి.ఎల్.ఎఫ్-ఉప్పల్ 4.20,11.10
మంత్రామాల్-అత్తాపూర్ 4.20,11.10
సుధ - శాలిబండ 11.30,2.40,5.35,8.00,11.10
టిఎన్ఆర్- కొంపల్లి 10.00,1.20,4.40,8.00,11.20
ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.30,7.30
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,4.20,7.30
ఎం.పి.మాల్ - కాచిగూడ 1.00,7.40
కూవాడిగూడ-10.30,7.40,10.40
అశోక ఎ/సి - వై.జంక్షన్ 2.30,10.40
ఎఎంఆర్ - మౌలాలి 11.15, 5.15,11.15
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 1.30,4.20,7.30,10.20
ఎఎంబి - గచ్చిబౌలి 1.30,4.25,7.55,10.55
దిల్‌సుఖ్‌నగర్-12.00,7.20
ఐడిపిఎల్-12.00,7.20
చందానగర్- 12.00,7.20
రాఘవేంద్ర-మల్కాజ్‌గిరి-10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.10
స్కైమాల్ - సనత్‌నగర్ 4.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.30,11.00
ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.30,7.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30,4.25,7.30,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.35,4.35,7.30,10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,7.15,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,4.30,10.30
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 1.30,4.30,7.30,10.30
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.20,2.40,6.25,9.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.55,4.30,11.05
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.00,6.00,9.15
టివోలి - సికింద్రాబాద్1.40,7.45
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.40PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,10.45
జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.30,7.15,10.30

తాక్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.15,6.15
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 2.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఏషియన్ స్వప్న 70ఎంఎం-కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30AM,2.15PM
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 2.45
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30